# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 271 | వరంగల్ | బుధవారం, 29 జూలై 2026 | పేజీలు : 02


## గ్రామాల అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** గ్రామాల సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లోని సిసి రోడ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణం, పాఠశాలకు ప్రహరీల నిర్మాణం, వంటి అభివృద్ధి పనులు ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ,500 రూపాయలకు గ్యాస్ , ఇందిరమ్మ ఇల్లు ,మహిళలకు ఉచిత ప్రయాణం వంటి హామీలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిఈఓ సత్యనారాయణమూర్తి తహసిల్దార్ వినోద్ కుమార్ ఎంపీడీవో సురేష్ ఏఈవో శ్రీనివాస్ ఆయా శాఖల అధికారులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామదేవతలకు జలాభిషేకం

**వర్షా లు కురవాలని ఆటపాటలతో సందడి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** వర్షాలు కురవాలని జనగామ జిల్లా పాలకుర్తి మండలం పెద్ద తండా(బి)కు చెందిన మహిళలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఊరంతా సామూహికంగా నీళ్ల బిందెలతో పాటలు పాడి వరుణ దేవుడు కరుణించాలని వేడుకున్నారు. బొడ్రాయికి జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు. వేసిన పంటలను వరుణదేవుడు ఒక్కరే కాపాడగలరని వేడుకున్నారు. సాలి, బుజ్జి, లక్ష్మి, బద్రి నేతృత్వంలోని సుమారు 70 మంది గిరిజన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధికి నిధులివ్వండి

■ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన వరంగల్ ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం



**పాలకుర్తి వాణి, హనుకొండ :** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల, నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్‌క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్‌క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధిపేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే ఈ కీలక మార్గంలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం అత్యవసరమని వివరించారు. అలాగే యాదాద్రి-వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని, సేకరించిన భూమిలో వెంటనే నిర్మాణాలకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025-26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన నర్సంపేట-నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి-హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాలకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



## శాకాంబరిగా రేణుక ఎల్లమ్మ

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ పట్టణం మూడో వార్డు పరిధిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఆషాఢ మాసం పురస్కరించుకొని వైభవోపేతంగా ఉత్సవాలు జరిగాయి. అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వివిధ రకాల కూరగాయలు ఆకుకూరలు పండ్లతో ధాన్యాలతో అమ్మవారిని అలంకరించారు. కాలనీలోని మహిళ భక్తులు బోనాలతో ర్యాలీగా ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు చేశారు.అమ్మవారిని జలకడవలతో కలశాలతో అభిషేకాలు చేశారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలతో విరజిల్లాలని అందరూ పిల్లాపాపలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలామణి శ్రీనివాస్, మెరుగు సుధాకర్ సుజాత, లగిశెట్టి కృష్ణమూర్తి పద్మావతి, దూడల రమేష్ శోభారాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవ కార్యక్రమాన్ని ఆలయ పూజారి శ్రీ మారుపాక శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాలనీ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దోసపాటి శ్రీలక్ష్మి, తూముకుంట్ల విజయ , లోనే మంజుల, మంగ మమత,మాదారపు కల్పన, ఆలేటి పద్మ ,మోటె రేణుక, పోగుల కవిత, ఎనగందుల రేణుక,సంబోజు జ్యోతి,భాగ్య, స్వామి నాయక్, సత్యనారాయణ తదితర భక్తులు పాల్గొన్నారు.





## విస్నూర్‌లో వనమహోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూర్ లో వన మహోత్సవంలో ఈత మొక్కలను ప్రొబేషనల్ సిఐ సంతోష్, ఎస్ఐ కే.పద్మ సర్పంచ్ బాల గాని రజిత యాకయ్య గౌడ్ కలిసి నాటారు. వన మహోత్సవం సందర్భంగా ఈత మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నార్లపురం శ్రీనివాస్, గౌడ కుల పెద్దల గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.




## అప్రమత్తతతోనే గుండె జబ్బుల నివారణ

**పాలకుర్తి వాణి, జనగామ :** గుండె సంబంధిత వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండడము అనివార్యము అని గుండె జబ్బుల ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ. నాగూర్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సౌజన్యం తో ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో మంగళవారం ఉదయం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్ష శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జనగామ చైర్మన్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో డా నాగూర్ మాట్లాడుతూ షుగర్, బి పి వ్యాధి గ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ నిర్ణీత నియమం ప్రకారం నిద్ర పోవాలని సూచించారు. ప్రతి మనిషికి గుండె సక్రమంగా పని చేసినపుడే ఆరోగ్యం గా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. చైర్మన్ డా. లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ సేవాభావం కలవారందరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా చేరాలని ఆహ్వానించారు. తొలుత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వనమాల సోమయ్య స్వాగతం తెలిపారు. వందన సమర్పణ చేసిన ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు మాట్లాడుతూ వయో వృద్ధుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం



ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో వృద్ధుల సౌకర్యార్థం దిన పత్రికలు, టివి సౌకర్యం, గ్రంధాలయం, క్యారమ్, చెస్, టేబుల్ టెన్నిస్ సౌకర్యం కలదని ప్రతి రోజు ఉదయం 9 గం. ల నుండి సా 5 గం ల వరకు సెంటర్ తెరిచి ఉంటుందని తెలిపారు. ఈ రోజు శిబిరంలో పాల్గొని లబ్ది పొందిన 92 మంది లబ్ది దారులు వారికి బి పి, ఇ సి జి, 2డి ఇకో పరీక్షలు నిర్వహించి సేవలందించిన ఒమేగా హాస్పిటల్స్ హైదరాబాద్ వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ శిబిరంలో డా. సుదీప్, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, శ్రవణ్, క్లబ్ కోశాధికారి బి . వీరయ్య, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు క్యాతరిన్, గోపయ్య, ప్రభాకర్ లయన్స్ నాయకులు నాగబండి రవీందర్, బచ్చు రమేశ్, ఎల్. శంకరలింగం, డా. జి. సీతారాం, మంగ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేయాలి

### ఎమ్మెల్యేను కలిసిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు



**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరగోముల ప్రవీణ్ రావు తన అనుచరులతో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డిని గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ప్రవీణ్ రావు కార్యకర్తలను సమన్వయ పరుస్తూ గ్రామ,మండల అభివృద్ధి తమదైన శైలిలో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యేని కోరడం జరిగింది. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రగుళ్ల రమేష్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్ ,మాజీ ఎంపీపీ బానోతు వెంకన్న ,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, పెద్దవంగర మండల హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి , వార్డు సభ్యులు గద్దల యాకలక్ష్మి , యాకన్న , కేశబోయిన మల్లయ్య ,అనిల్ , తంగేళ్లపల్లి కిరణ్ ,సాయిని వెంకన్న ,బండారి రాజు ,తుర్క క్రిస్టఫర్ ,కుమ్మనబోయిన మహేష్ గుగులోతు అనిల్ ,బి సునీల్ ,శివరాత్రి వెంకటేష్, పాక స్వామి, తాటిపాముల ఉపేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341